సాక్షి 24/7
తూర్పుగోదావరి
మంగళవారం 28-8-2018
EAST GODAVARI
గరిష్టం 31.0° / కనిష్టం 25.0°

# విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా చూడాలి

## జేఎన్‌టీయూకే రెక్టార్ పూర్ణానందం



క్రీడాకారిణి తేజశ్వినిని సత్కరిస్తున్న రెక్టార్ పూర్ణానందం, రిజిస్ట్రార్ సుబ్బారావు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా పీడీలు శ్రద్ధ చూపాలని జేఎన్‌టీయూకే రెక్టార్ పూర్ణానందం సూచించారు. స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూకేలో సోమవారం నిర్వహించిన అనుబంధ కళాశాలల 11వ ఫిజికల్ డైరెక్టర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేలా శిక్షణ ఇవ్వాలని కోరారు. జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు క్రెడిట్ పాయింట్స్ ఇచ్చేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్య ప్రణాళికను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు యోగా, మెడిటేషన్‌పై శిక్షణ ఇవ్వాలని సూచించారు. 2017–18 సంవత్సరంలో ఛండీఘర్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆలిండియా ఇంటర్ వర్సిటీ రోలర్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్‌లో యూనివర్సిటీ తరపున పాల్గొని రెండు బంగారు, ఒక వెండి పతకం సాధించిన ఎంఎస్‌వీ తేజశ్వినిని, బంగారు పతకం సాధించిన ఆర్.అరుణ్‌కుమార్ తల్లిని సత్కరించి, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ కాలేజియేట్ టోర్నీ కార్యదర్శి డాక్టర్ జీపీ రాజు, స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ శ్యామ్‌కుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ జి.అబ్బయ్య, అధ్యాపకులు, పీడీలు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూకే అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



దిలీప్‌కుమార్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూకేలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న దిలీప్‌కుమార్‌కు జేఎన్‌టీయూకే సోమవారం డాక్టరేట్ ప్రకటించింది. డ్యాంపింగ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ఏఫ్ఆర్‌పీ కాంపోజిట్స్ అండ్ స్ట్రక్చరల్ అనాలసిస్ ఆఫ్ సర్ఫేస్ బాండెడ్ పీజెడ్‌టీ ఎఫ్ఆర్‌పీ ప్యానల్స్ అంశంపై ఆయన జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్ పర్యవేక్షణలో సిద్ధాంత వ్యాసం సమర్పించారు.